సాక్షి రాజన్న సిరిసిల్ల

సోమవారం । 27 । జనవరి । 2025





పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన

న్యూస్‌రీల్

మున్సిపల్ ప్రత్యేక పాలన అధికారిగా కలెక్టర్

సిరిసిల్లటౌన్: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల ఇన్‌చార్జి ప్రత్యేక పాలనాధికారిగా జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా నియమితులయ్యారు. మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ఈనెల 26వ తేదీతో ముగియడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం రాత్రి మున్సిపాలిటీలకు ఇన్‌చార్జి పాలన అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా స్థానికసంస్థల అడిషనల్ కలెక్టర్ లేకపోవడంతో ఆ బాధ్యతలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేపట్టనున్నారు. పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో ఇకపై కొత్త పాలకవర్గం కొలువుదీరే వరకు ప్రత్యేకాధికారి పాలన కొనసాగనుంది.

ముందుజాగ్రత్తలతో దొంగతనాలకు చెక్

- సీఐ వెంకటేశ్వర్లు



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు

రుద్రంగి(వేములవాడ): ముందుజాగ్రత్తలు తీసుకోవడం ద్వారా దొంగతనాలను అడ్డుకోవచ్చని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. అపరిచిత వ్యక్తుల రాక గురించి ముందస్తుగా హెచ్చరించే యాంటీ తెఫ్ట్ లాక్స్ గురించి వివరించారు.

హెల్త్‌క్యాంపు అడ్డుకున్న నాయకులు



హెల్త్ క్యాంపును అడ్డుకున్న సీఐటీయూ నాయకులు

వీర్నపల్లి(సిరిసిల్ల): మండల కేంద్రంలో ఆదివారం లేబర్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్‌క్యాంప్‌ను సీఐటీయూ నాయకులు అడ్డుకున్నారు. వారు మాట్లాడుతూ లేబర్ కార్డులు ఉన్న వారికి హెల్త్‌క్యాంపు నిర్వహిస్తూ.. లేబర్ వెల్ఫేర్‌బోర్డులోని నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో కార్మికుని పేరిట వెల్ఫేర్‌బోర్డు నుంచి రూ.3500 నిర్వాహకులు తీసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మికశాఖమంత్రిని ఏర్పాటు చేసి నిధులు సద్వినియోగం అయ్యేలా చూడాలని కోరారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగుమంటి ఎల్లారెడ్డి, ప్రజాసంఘాల జిల్లా నాయకులు మల్లారపు అరుణ్‌కుమార్, నాయకులు రాజేశం, నర్సయ్య, నరేందర్, రాజెల్లయ్య పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

- జడ్జీలు లక్ష్మణాచారి, జ్యోతిర్మయి



అడ్వకేట్లకు బహుమతులు అందజేస్తున్న జడ్జీలు లక్ష్మణాచారి, జ్యోతిర్మయి

వేములవాడ: క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మణాచారి పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లోని విజేతలకు ఆదివారం జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయితో కలసి బహుమతులు అందజేశారు. వారు మాట్లాడుతూ ఏటా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించుకోవడం మంచి సంప్రదాయమన్నారు. అధ్యక్షుడు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, క్రీడల కార్యదర్శి నాగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి..సంక్షేమం

- నాలుగు కొత్త పథకాలతో ముందుకు..
- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా
- జిల్లాలో ఘనంగా గణతంత్ర వేడుకలు



పోలీస్ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ అఖిల్‌మహాజన్



వేడుకలకు హాజరైన అతిథులు, జిల్లా అధికారులు



జెండా వందనం చేస్తున్న కలెక్టర్, ఎస్పీలు



సిరిసిల్ల: అభివృద్ధి పనులు.. సంక్షేమ పథకాలను ప్రజాప్రభుత్వం నిరంతరం అందిస్తోందని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పేర్కొన్నారు. జిల్లా పోలీస్ ఆఫీస్(డీపీవో)లో ఆదివారం 76వ గణతంత్ర వేడుకల సందర్భంగా ఎస్పీ అఖిల్‌మహాజన్‌తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ గౌరవవందనం స్వీకరించారు. కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో నేటి నుంచి రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకం, నూతన రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. 44,620 మంది రైతులకు రూ.352.74 కోట్లు రుణమాఫీ జరిగిందని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకంలో జిల్లాలో రూ.73.41 కోట్ల విలువైన కోటి 95 లక్షల మంది మహిళలు జీరో టికెట్లపై ప్రయాణించారని, మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా 'ఇందిరా మహిళాశక్తి' పేరుతో పథకానికి ప్రజాపభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటి వరకు మన జిల్లాలో మూడు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించుకున్నామని, రూ.500లకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, జిల్లాలో ఇప్పటి వరకు 93,104 కుటుంబాల బ్యాంక్ ఖాతాల్లో రూ.7.35కోట్ల సబ్సిడీ సొమ్మును జమచేసినట్లు వివరించారు. గృహజ్యోతి పథకంలో మార్చి 1, 2024 నుంచి డిసెంబర్ 2024 వరకు 9,44,834 జీరో బిల్లులు జారీ చేసి రూ.36.36కోట్లను ప్రభుత్వం చెల్లించిందన్నారు.

పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల పూర్తి

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ఏడాదిలోగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని ప్యాకేజీ–9, 10, 11, 12 పనులు పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)కు శ్రీకారం చుట్టిందని, జిల్లా వ్యాప్తంగా 1,531 ఎన్యుమరేషన్ బ్లాక్‌ల పరిధిలో వందశాతం 1,92,432 ఇండ్లు సర్వే పూర్తి చేశామన్నారు. 248 కొనుగోలు కేంద్రాల ద్వారా 37,398 మంది రైతుల నుంచి 2.11లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, రూ.490 కోట్లు జమ చేసినట్లు వివరించారు. సన్నరకం ధాన్యానికి 1200 మంది రైతులకు రూ.3.8కోట్లు బోనస్‌గా చెల్లించినట్లు తెలిపారు. ప్రతీ సోమవారం ప్రజావాణిలో విన్నపాలు స్వీకరించి, పరిష్కరిస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటికే 400 మందికి కాటమయ్య కిట్లు అందించామని, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల పరిధిలోని 440 చెరువుల్లో ఉచితంగా 43.69 లక్షల చేప పిల్లలను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. గ్రామీణ రోడ్లకు పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.18 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఆర్థిక పునరావాసం కింద దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్ బంక్ నిర్మించగా, జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో 24 మంది దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు ఉపాధి పొందుతున్నారు. 322 మంది దివ్యాంగులకు 674 సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

యువత ఉపాధికి జాబ్‌మేళాలు

యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పనకు జిల్లాలో 12 జాబ్ మేళాలు నిర్వహించి 1,500 మంది నిరుద్యోగులకు ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పించామని, జిల్లాలో 136 మంది స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ, బాషా పండితులు, పీఈటీల పోస్టులు, గ్రూప్–4 కింద 124 మంది పోస్టులు భర్తీ చేసినట్లు వివరించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

జిల్లాలోని వివిధ పాఠశాలల చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. దేశభక్తిని, జాతీయభావాన్ని పెంచే గీతాలతో ఆకట్టుకున్నారు. చిన్నారుల నృత్యాలు అలరించాయి. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, అదనపు కలెక్టర్ ఎస్. ఖీమ్యానాయక్, అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, సిరిసిల్ల ఇన్‌చార్జి ఆర్డీవో రాధాబాయి, సిరిసిల్ల తహసీల్దార్ ఉమారాణి, కలెక్టర్ తల్లిదండ్రులు, ఎస్పీ సతీమణి, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు వేడుకల్లో పాల్గొన్నారు.

రూ.900 కోట్లతో అభివృద్ధి పనులు

వేములవాడలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. రూ.900 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేస్తున్నామని, ఇందులో రూ.75కోట్లతో శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని చెప్పారు. ప్రభుత్వ దవాఖానాల్లో వైద్యసహాయాన్ని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచామని, చందుర్తి, పెద్దలింగాపూర్‌లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా 13,861 మంది రోగులకు రూ.33.63 కోట్ల విలువైన వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. సిరిసిల్లలోని నేతన్నలకు నేతన్న పొదుపు, నేతన్న భరోసా, నేతన్న భద్రత పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. వస్త్ర ఆర్డర్ బకాయిలు రూ.379.85 కోట్లు చెల్లించామని వివరించారు. 66 లక్షల మీటర్ల ఆర్వీఎం క్లాత్ ఆర్డర్ కేటాయించామని, రూ.50కోట్లతో ఏర్పాటు చేసిన యార్న్‌బ్యాంక్ విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. స్వశక్తి సంఘాల్లోని మహిళలకు ఒకే రకమైన 4.56 కోట్ల మీటర్ల చీరల ఉత్పత్తి ఆర్డర్ నేతన్నలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిందని తెలిపారు. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని 546 ప్రభుత్వ విద్యాసంస్థల్లో 50,346 మంది విద్యార్థులు చదువుతున్నారని, 13 కేజీబీవీల్లో 3వేలకు పైగా విద్యార్థులకు ఐఐటీ, నీట్ ఫౌండేషన్ కోర్సు, ఎంసెట్ ఇతర పోటీపరీక్షల్లో శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. కామన్ డైట్ ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు.



నృత్యం చేస్తున్న విద్యార్థినులు



ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన



రాజన్న ఆలయంపై జెండా ఎగురవేస్తున్న అధికారులు





ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు



కలెక్టర్, ప్రభుత్వ విప్, ఎస్పీలతో చిన్నారులు



కలెక్టరేట్‌లో జెండా వందనం చేస్తున్న ఉద్యోగులు



పోలీస్ కార్యాలయంలో అధికారులు

మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం



మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

సిరిసిల్లటౌన్: మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడంపై సిరిసిల్లలో ఆదివారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద స్వీట్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ముప్పై ఏళ్ల ఉద్యమాన్ని నలభై ఏళ్ల ప్రజాజీవితంలో నిస్వార్థంగా సేవచేసిన మందకృష్ణకు పద్మశ్రీ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్, అంబేడ్కర్ సంఘాల జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాసు, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్, జిల్లా అధికార ప్రతినిధి గుండ్రెడ్డి రాజు, జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్షపతి, సావనపెల్లి రాకేశ్, నేరెళ్ల శ్రీనివాస్, పసుల భేషకుమార్ పాల్గొన్నారు.

మిడ్‌మా'నీటి'లో జాతీయ జెండా

- దేశభక్తిని చాటుకున్న మత్స్యకారులు



మిడ్‌మానేరు నీటిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ముదిరాజ్ మత్స్యకారులు

వేములవాడఅర్బన్: గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని ముదిరాజ్ మత్స్యకారులు తమ దేశభక్తిని చాటుకున్నారు. రాజన్నసిరిసిల్ల జిల్లా మిడ్‌మానేరు ప్రాజెక్ట్ బ్యాక్‌వాటర్‌లో ముంపునకు గురైన కొడుముంజ పాత గ్రామపంచాయతీ భవనంపై ఆదివారం జాతీయజెండాను ఆవిష్కరించారు. మిడ్‌మానేరు నీటిలోకి తెప్పలపై వెళ్లిన ముదిరాజ్ కులస్తులు జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రేగుల పర్శరాములు, రాగుల ప్రశాంత్, శ్రీనివాస్, మధు తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు



లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడఅర్బన్: అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందజేస్తామని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ అర్బన్ మండలం శాభాష్‌పల్లిలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా మంజూరుపత్రాలు అందజేశారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. ఇంకా అర్హులు దరఖాస్తు చేసుకోకుంటే సంబంధిత కార్యాలయాల్లో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. జిల్లా ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్, వేములవాడ ఎంపీడీవో రాజీవ్ మల్హోత్ర, పార్టీ మండలాధ్యక్షుడు పల్లి కనకయ్య, మాజీ సర్పంచ్ పండుగ ప్రదీప్, ఎర్రం రాజు, గాలిపెల్లి స్వామి పాల్గొన్నారు.



రాజన్నకు జనజాతర

వేములవాడ: రాజన్నను ఆదివారం 30వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ధర్మగుండంలో స్నానాలు చేసిన భక్తులు కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాలు, అమ్మవారికి కుంకుమపూజ మొక్కులు చెల్లించుకున్నారు.



క్లుప్తంగా

అనారోగ్యంతో అంగన్‌వాడీ టీచర్ మృతి


మరియమ్మ (ఫైల్)

బోయినపల్లి(చొప్పదండి): మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ మానాల మరియమ్మ (50) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. టీచర్ కుటుంబానికి ఐసీడీఎస్ అధికారులు రూ.20 వేలు, అంగన్‌వాడీ టీచర్లు రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. మరియమ్మ మృతదేహానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, ప్రధానకార్యదర్శి కడారి రాములు నివాళి అర్పించారు. అంగన్‌వాడీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఓరుగంటి శ్యామల, పద్మ, సూర్య, చంద్రకళ, వజ్రమ్మ, లక్ష్మీబాయి, వసంత, అరుంధతి, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డుకు భూమిపూజ



ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): మండలంలోని పదిర, హరిదాస్‌నగర్ గ్రామాల్లో సీసీరోడ్లకు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సాబేర బేగం ఆదివారం భూమిపూజ చేశారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ పదిర గ్రామంలో రూ.10లక్షలు, హరిదాస్‌నగర్‌లో రూ.10లక్షలతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గుండాటి రాంరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, నాయకులు గంట బుచ్చగౌడ్, చెన్ని బాబు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలుడి అనుమానాస్పద మృతి

మానకొండూర్‌రూరల్: మండలంలోని పచ్చునూర్ గ్రామానికి చెందిన ఓ బాలుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. పచ్చునూర్‌కు చెందిన కనకం వశీకర్ (12) తిమ్మాపూర్ మైనార్టీ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. సంక్రాంతి పండుగ సెలవులకు పచ్చునూర్‌లోని నాన్నమ్మ ఇంటికి వచ్చాడు. శనివారం పచ్చునూర్ నుంచి తన చెల్లెను అమ్మమ్మ గ్రామం కెల్లేడులో వదిలిపెట్టి తిమ్మాపూర్ వెళ్తానని ఇంట్లో చెప్పి వచ్చాడు. కెల్లేడులోని ఇంట్లో ఊయలకు ఉన్న చీర మెడకు బిగుసుకుపోయి అనుమానాస్పద స్థితిలో మృతిచెంది ఉన్నాడు. బాలుడి తండ్రి విద్యాసాగర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామానికి చెందిన వైద తిరుపతి (50) ఆదివారం వేకువజామున ఇంటి ఆవరణలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తిరుపతి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని, బాధ భరించలేక ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని కుటుంబీకులు తెలిపారు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై లక్ష్మణ్‌రావు తెలిపారు.

ఉత్తమ ఉద్యోగులకు సన్మానం


ప్రశంసాపత్రం అందుకుంటున్న వేములవాడ ఆర్డీవో ఎస్.రాజేశ్వర్

సిరిసిల్లకల్చరల్: జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులను గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం సన్మానించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్‌మహాజన్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందించారు. ఈ స్ఫూర్తితో మరిన్ని ఉత్తమ సేవలు అందించాలని సూచించారు.


వి.రవి ఎక్సైజ్ ఎస్సై | జి.బాలచంద్రం ఏడీ, ల్యాండ్ సర్వే | బి.రామ్మోహన్ ఎస్‌ఐ తంగళ్లపల్లి


ఆర్వీ రాధాబాయి ఎస్‌డీసీ | బి. శేషాద్రి డీఆర్డీవో | పీబీ శ్రీనివాసాచారి సీపీవో | డాక్టర్ వి.రవీందర్‌రెడ్డి డీవీవో | అమరేందర్‌రెడ్డి ఇరిగేషన్ ఇంజనీర్ | వంగరి శ్రీధర్ డీపీఆర్‌వో | నీల రాఘవేందర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ | టి.రజిత పౌరసరఫరాల మేనేజర్ | అజ్మీర రాందాస్ డీఎస్‌వో | ఎన్.మల్లికార్జున్ లీడ్‌బ్యాంక్ మేనేజర్


జి.అన్వేశ్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ | ఎస్‌కే అన్సార్ పట్టణ ప్రణాళికాధికారి | ఉమారాణి సిరిసిల్ల తహసీల్దార్ | పి.సుజాత వేములవాడ తహసీల్దార్ | ఎ.జయంత్ తహసీల్దార్, తంగళ్లపల్లి | ఎ.చంద్రశేఖర్‌రెడ్డి డీఎస్పీ | పి.మురళీకృష్ణ డీఎస్పీ | బి.శ్రీనివాస్ సీఐ, ఎల్లారెడ్డిపేట | ఎం.శ్రీనివాస్, సీఐ వేములవాడ రూరల్ | మారుతి ఎస్సై, వేములవాడ


బి.ఎల్లయ్యగౌడ్ ఎస్‌ఐ, వీర్నపల్లి | జి.కృష్ణవేణి ఏవో టెక్నీషియన్ | ఎంఏ భారతి ఏడీ, ఇండస్ట్రీస్ | వై.శశికళ ఎంపీడీవో | డి.పద్మ ప్రిన్సిపాల్, బద్దెనపల్లి | డాక్టర్ నయీమ్ జహా | సుచేతలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్ అగ్రహారం | డాక్టర్ ఎ.సాధన అసిస్టెంట్ ప్రొఫెసర్ | డాక్టర్ జె.మనీశ్‌కుమార్ | ఎం.ప్రణీత్‌గౌడ్ ఎక్సైజ్ ఎస్సై | దేవరాజం, ఎస్పీ హెడ్‌కానిస్టేబుల్

కాలిన కార్మికుల గుడిసెలు

- దాదాపు రూ.5 లక్షల ఆస్తి నష్టం
- పనికి వెళ్లడంతో తప్పిన ప్రాణ నష్టం
- ఆదుకోవాలని కార్మికుల వేడుకోలు


మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

సిరిసిల్లక్రైం: జిల్లా కేంద్రంలోని సాయినగర్ కార్గిల్ లేక్ సమీపంలో ఆదివారం కార్మికుల గుడిసెలు కాలి బూడిదయ్యాయి. ఫైర్ సిబ్బంది తెలిపిన వివరాలు.. సాయినగర్‌లో మధ్యప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ ప్రాంతానికి చెందిన కార్మికులు భవన నిర్మాణ పనుల కోసం వచ్చి దాదాపు 16 గుడిసెలు వేసుకుని ఉంటున్నారు. రోజువారీగా కూలీలు పని వెళ్లిన సమయంలో ఓ గుడిసె నుంచి మంటలు రావడంతో స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఒకదాని నుంచి మరో గుడిసెకు మంటలు వ్యాపించడంతో అక్కడున్న గుడిసెలన్నీ అంటుకున్నాయి. నిత్యవసర సరుకులు, బట్టలు, వంట సామగ్రి కాలిబూడిదయ్యాయి. ఆస్తి నష్టం రూ.5 లక్షల వరకు ఉంటుందని సిరిసిల్ల స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేందర్ పేర్కొన్నారు.

దర్యాప్తు చేస్తున్నం



కార్మికుల గుడిసెలు కాలిపోవడానికి కారణాలు స్పష్టంగా చెప్పలేం. వారందరూ రోజువారీ వంటకు కట్టెల పొయ్యి వాడుతారు. అలా ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నాం. పూర్తి వివరాల కోసం దర్యాప్తు జరుగుతుంది. అయితే ప్రమాదంలో నిత్యవసరాలు మాత్రమే కాలిపోయాయి. కార్మికులందరూ పనికి వెళ్లడంతో పెను ప్రమాదం తప్పింది.

– నరేందర్, సిరిసిల్ల ఫైర్ స్టేషన్ అధికారి

16 కుటుంబాలం పని కోసం ఉన్నాం..



ఇక్కడ మాకు సంబంధించి 16 కుటుంబాలు ఉన్నాయి. మా గుడిసెలు కాలిపోయినట్లు కొందరు తెలిపితే పని నుంచి పరుగుపరుగున వచ్చాం. గుడిసెలన్నీ కాలిపోయాయి. మాకు తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టలు కూడా లేకుండా అన్ని కాలిపోయాయి. దిక్కుతోచని స్థితిలో ఉన్నాం.

– రాజేశ్, వలస కూలీ, ఛతీస్‌గఢ్

ప్రభుత్వం ఆదుకోవాలి



పని కోసం వచ్చిన కూలీల ఇళ్లు కాలిపోయాయి. వెంటనే ఇక్కడున్న కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వ అధికారులు వారికి పునరావాస చర్యలు చేపట్టాలి. కనీసం ఉండడానికి స్థలం ఇచ్చి, నిత్యవసరాలు అందించాలి. నివాసం ఉండే స్థావరాలు కాలిపోవడం బాధాకరం.

– రాజు, సిరిసిల్ల

చికెన్‌తో అధికారుల విందు భోజనం?


చికెన్‌తో విందు భోజనం చేస్తున్న అధికారులు

రుద్రంగి(వేములవాడ): గణతంత్ర దినోత్సవం వేళ రుద్రంగి మండలంలో అధికారుల విందు భోజ నంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జాతీయ పండుగలైన స్వాతంత్య్ర, గణతంత్ర, గాంధీ జయంతి రోజుల్లో జీవ హింస చేయరాదని అందరికీ తెలిసిందే. అధికారులు సైతం చికెన్, మటన్ సెంటర్లను మూసి వేయాలని ఆదేశాలు జారీ చేస్తారు. కాగా, ఆదివారం గణతంత్ర దినోత్సవం రోజు రుద్రంగి రైతు వేదికలో కొందరు మండల స్థాయి అధికారులు ఓ మండల అధికారి ఇచ్చిన చికెన్ విందు భోజనానికి హాజరై తృప్తిగా ఆరగించారు. అధికారులే ఇలా చికెన్ విందు భోజనం చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మువ్వన్నెల రెపరెపలు

- సిరిసిల్లలో ఘనంగా గణతంత్ర దినోత్సవం
- వాడవాడల్లో ఘనంగా వేడుకలు


కోర్టులో జెండాకు అభివాదం చేస్తున్న జిల్లా జడ్జి ప్రేమలత


మున్సిపల్ కార్యాలయంలో కొండూరి రవీందర్‌రావు, జిందం కళ, లావణ్య

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రం త్రివర్ణశోభితమైంది. ఆదివారం సబ్బండవర్గాలు 76వ భారత గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక డీసీసీ ఆఫీస్‌లో ప్రభుత్వ విప్, డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, గాంధీచౌక్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వ్యవసాయ మార్కెట్‌లో చైర్‌పర్సన్ వెల్ముల స్వరూపరెడ్డి, వేంకటేశ్వర ఆలయంలో ఈవో మారుతిరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గాంధీచౌక్‌లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, తెలంగాణ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, కార్మికభవనంలో జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సీపీఎం కార్యదర్శి మూషం రమేశ్, బీజేపీ ఆఫీస్‌లో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్, పార్టీ పట్టణాధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, పౌరసంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్, వార్పిన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సిరిమల్ల సత్యం, ఆసాముల సమన్వయ కమిటీ అధ్యక్షుడు పోరండ్ల రమేశ్, సిరిసిల్ల రచయితల సంఘం అధ్యక్షుడు ఎలగొండ రవి, భవన కార్మిక సంఘం అధ్యక్షుడు అక్కెనపల్లి భాస్కర్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చేపూరి బుచ్చయ్య, జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కూర అంజిరెడ్డి, రజకసంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, 15వ వార్డులో కౌన్సిలర్ ఆకునూరి విజయనిర్మల, నేతన్నచౌక్‌లో సామాజిక సమరసత వేదిక అధ్యక్షుడు మోర శ్రీనివాస్ జాతీయ జెండాలు ఆవిష్కరించారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

జిల్లా పరిషత్ ఆఫీస్‌లో సీఈవో వినోద్, జిల్లా కోర్టులో జడ్జి ప్రేమలత, జడ్జీలు పి.లక్ష్మణాచారి, ప్రవీణ్, కావేరి సృజన, గడ్డం మేఘన, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దోర్నాల సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి తంగళ్లపల్లి వెంకట్ పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయంలో చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, సెస్ ఆఫీస్‌లో చైర్మన్ చిక్కాల రామారావు జెండా ఎగురవేయగా ఎండీ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. డీఈవో జగన్‌మోహన్‌రెడ్డి, డీఎంహెచ్‌వో రజిత, డీటీవో లక్ష్మణ్, జిల్లాస్పత్రి సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ దుబ్బాక లావణ్య, ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రశాంత్‌రావు జాతీయ జెండాలు ఎగురవేశారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్‌బేగం
- లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత


గుండారంలో లబ్ధిదారులకు పత్రాలు అందిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి, నాయకులు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్‌బేగం కోరారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగుండారంలో ఆదివారం నిర్వహించిన ప్రజాపాలన లబ్ధిదారుల గ్రామసభలో రైతుభరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరైన పత్రాలను అందజేశారు. ముందుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందేశాన్ని వినిపించారు. జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ గ్రామం చిన్నదైనప్పటికీ ఇంతమంది అర్హత సాధించడం హర్షణీయమన్నారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సాబేర బేగం, వైస్‌చైర్మన్ గుండాటి రామ్‌రెడ్డి, తహసీల్దార్ రామచంద్రం, ఎంపీడీవో సత్తయ్య, ఎంఈవో కృష్ణహరి, నాయకులు దొమ్మాటి నర్సయ్య, షేక్ గౌస్, సద్ది లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమానికే పథకాలు.. జెడ్పీ సీఈవో వినోద్

బోయినపల్లి(చొప్పదండి): ప్రజల సంక్షేమానికే ప్రభుత్వం అనేక రకాల పథకాలు ప్రవేశపెడుతోందని జెడ్పీ సీఈవో వినోద్ పేర్కొన్నారు. బోయినపల్లి మండలం అనంతపల్లిలో ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు మంజూరుపత్రాలను అందించారు. ఎంపీడీవో జయశీల, తహసీల్దార్ నారాయణరెడ్డి, ఎంపీవో శ్రీధర్, ఎంఏవో ప్రణీత, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్, వైస్‌చైర్మన్ వినోద్‌రెడ్డి, వంగపెల్లి సత్యనారాయణరెడ్డి, రాజిరెడ్డి, జంగ సత్యం, పురుషోత్తంరెడ్డి, జాగీరు శోభన్, వెంకటేశ్, రఫీ ఉన్నారు.

అర్హులందరికీ పథకాలు

కోనరావుపేట(వేములవాడ): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఆర్డీవో రాజేశ్వర్ పేర్కొన్నారు. మండలంలోని రాజన్నగొల్లపల్లి(కొలనూర్)లో 16 మందికి ఆత్మీయ భరోసా, 30 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 20 మందికి రేషన్‌కార్డులు, 56 మందికి రైతుభరోసా మంజూరు పత్రాలను అందించారు. తహశీల్దార్ విజయ ప్రకాశ్‌రావు, ఎంపీడీవో శంకర్‌రెడ్డి, ఎంపీవో అరీఫ్ పాషా, ఏవో సందీప్, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, హౌసింగ్ పీడీ చెన్నయ్య, డీఈ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ స్ఫూర్తితోనే సంక్షేమం – కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి

ముస్తాబాద్(సిరిసిల్ల): దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ముస్తాబాద్ మండలం కొండాపూర్‌లో లబ్ధిదారులకు మంజూరుపత్రాలు అందించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీలు నర్సయ్య, యాదగిరి, తహసీల్దార్ సురేశ్, ఎంపీడీవో బీరయ్య, మాజీ సర్పంచ్ యారాటి లక్ష్మి, రాజిరెడ్డి, దేవిరెడ్డి, రాజు, కరుణాకర్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హులకు మంజూరుపత్రాలు

చందుర్తి(వేములవాడ): అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని మండల ప్రత్యేకాధికారి రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. చందుర్తి మండలం కొత్తపేటలో ఐదుగురికి రేషన్‌కార్డులు, ఏడుగురికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 17 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 63 మందికి రైతుభరోసా మంజూరుపత్రాలు అందించారు. తహసీల్దార్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బొజ్జ మల్లేశం, ఎంపీడీవో ప్రదీప్‌కుమార్, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూస్ ఏఈలు వెంకటేశ్వర్లు, రవిశంకర్ పాల్గొన్నారు.

తంగళ్లపల్లి(సిరిసిల్ల): మండలంలోని రాళ్లపేటలో లబ్ధిదారులకు మంజూరైన పత్రాలను అధికారులు అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వెలుముల స్వరూప, డీఆర్‌డీవో, ఇన్‌చార్జి డీపీవో శేషాద్రి, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, తహసీల్దార్ జయంత్‌కుమార్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నేరెళ్ల నర్సింగం పాల్గొన్నారు.

ఇల్లంతకుంట(మానకొండూర్): మండలంలోని సిరికొండలో 354 మందికి రైతుబంధు, 128 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 21 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 22 మందికి రేషన్‌కార్డుల మంజూరుపత్రాలు అందించారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐరెడ్డి చైతన్య, మండల స్పెషలాఫీసర్ రామకృష్ణ, తహసీల్దార్ ఎంఏ ఫరూక్, ఎంపీడీవో శశికళ, వ్యవసాయాధికారి సురేష్‌రెడ్డి, ఏపీవో చంద్రయ్య, ప్యాక్స్ మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రుద్రంగి(వేములవాడ): మండలంలోని గైదిగుట్టతండాలో నిర్వహించిన కార్యక్రమం రసాభాసగా మారింది. అర్హులకు మంజూరు చేయలేదని, అనర్హులను ఎలా ఎంపిక చేస్తారని పలువురు నిరుపేదలు అధికారులను నిలదీశారు. మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించగా, వారి వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రుద్రంగి ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, మండల అధికారులు పాల్గొన్నారు.

వీర్నపల్లి(సిరిసిల్ల): మండలంలోని లాల్‌సింగ్‌తండాలో 117 మందికి రైతుభరోసా, ఆరుగురికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 115 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 17 మందికి రేషన్‌కార్డుల మంజూరుపత్రాలు అందించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లకావత్ రాములు, మండల ప్రత్యేకాధికారి రాందాస్, తహసీల్దార్ మారుతిరెడ్డి, ఎంపీడీవో వాజిద్, వ్యవసాయాధికారి జయ, ఏసీవో శ్రీహరి, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

వేములవాడరూరల్: వేములవాడరూరల్ మండలం వెంకటాంపల్లిలో 25 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 10 మందికి రేషన్‌కార్డులు, 189 మందికి రైతుభరోసా, ఆరుగురికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మంజూరుపత్రాలు అందించారు. వేములవాడ ఏఎంసీ చైర్మన్ రాజు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో శ్రీనివాస్, ఏవో వినీత, పంచాయతీ సెక్రెటరీ మనీష, ఏపీఎం చంద్రయ్య, నాయకులు రంగు వెంకటేశ్, బొడ్డు రాములు, బండ శ్రీనివాస్, చిలుక ప్రభాకర్, చింతలకోటి రాజు పాల్గొన్నారు.


లాల్‌సింగ్‌తండాలో లబ్ధిదారులతో అధికారులు, నాయకులు


ముస్తాబాద్: కొండాపూర్‌లో లబ్ధిదారులతో కేకే మహేందర్‌రెడ్డి


చందుర్తి: కొత్తపేటలో మంజూరుపత్రాలు అందిస్తున్న అధికారులు